





మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 21 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2







## వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర టౌన్షిప్ లక్ష్మీ అపార్ట్మెంట్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే కార్యక్రమాల్లో నిర్వాహకులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ అనిత, గుణగంటి కృష్ణ, మట్టపల్లి రాధాకృష్ణ, మట్టపల్లి ప్రసాద్, సోమయ్య, గిలకత్తుల కేశయ్య, శ్రీనివాస నాయుడు, అనంతరెడ్డి, శ్యామ్, ఝాన్సీ రాణి, అరుణ, సరిత, రూప, కృష్ణవేణి, శైలజ, మాధవి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి



భానుపురి /సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని గ్లోబల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండటం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సమాజంలో మంచి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ మోనీషా, మేనేజ్మెంట్ క్రాంతి కుమార్ రెడ్డి,బిక్షపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ చౌరస్తాలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



భానుపురి/సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట పట్టణంలోని 33వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తా లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాడు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వరలక్ష్మి పూజలో 151కుటుంబాలు పాల్గొన్నారు. వినాయకుని లడ్డు ను సుధాకర్ 40,000/- రూపాయలకు కలశాన్ని కృష్ణారెడ్డి 20,000/- అమ్మవారి చీర ను 7000/- రూపాయలకు మోదుగు జానకమ్మ దక్కించుకున్నారు. అన్నదాన కార్యక్రమం దాతలు డాక్టర్ సునీల్ కుమార్ రాధిక, కొమ్ము వెంకటరెడ్డి రమ దంపతులు , విగ్రహ దాత గొట్టిముక్కుల శ్రీనివాసరెడ్డి కళావతి దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగుల వాసు, ఉత్సవ కమిటీ గౌరవ అద్యక్షులు పెద్దిరెడ్డి రాజా లు మాట్లాడుతూ గణేష్ నగర్ చౌరస్తా విద్యానగర్ వాడకట్టు నందు గత 18 సంవత్సరాల నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, స్థానికంగా ఉన్నటువంటి భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గణేష్ మహారాజ్ యొక్క దయవల్ల ఈ సంవత్సరము వర్షాలు పడి ఎన్ లి నో ప్రభావం తొలగిపోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అద్యక్షులు ఇండ్ల ధనమూర్తి, వుప్పల శ్రవణ్ కుమార్, వీర బ్రహ్మచారి పెద్దిరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

భానుపురి/సూర్యాపేట కల్చరల్

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల 26వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో



మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు పెండెం చంద్రశేఖర్, నేరెళ్ల లక్ష్మీ, పెద్దిరెడ్డి కళ్యాణ్,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, కార్యదర్శి కారింగుల వేణు, విగ్రహ దాత మద్దెల శ్రీనివాస్, అన్నదాతలు,నేరెళ్ల నరేష్, పోలగాని ఉపేందర్, పర్వతం ఉపేంద్రచారి, గుణగంటి మధు, కొండా రాజేష్, పోదీల హరిరాం ప్రసాద్, కృష్ణ,మద్దెల అరవింద్, ఫణి, నేరేళ్ల యతిన్, మిథున్, సాయి కుషాల్, దోరేపల్లి సైదులు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

భానుపురి/సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో శ్రీ స్టార్ హాస్పిటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణనాథుని కి పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడుతూ అన్నదానాల్లో కెల్లా అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ స్టార్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సందీప్ చౌదరి, మేనేజ్మెంట్ రవి, రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



-మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

భానుపురి/సూర్యాపేట కల్చరల్

అన్నిదానాల్లో అన్నదానం మిన్న అని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు 4 వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుణగంటి హేమసతీష్, కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ దంతాల సాయినవీన్, దంతాల వీరయ్య, నరేందర్ నాయుడు, అక్కినపల్లి జానయ్య, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, రేపాల యాదగిరి, జీడిమెట్ల రాంబాబు, విశాల్, భరత్ రెడ్డి, మహేష్, రేవంత్, నితిన్, తన్వి, వెంకట సాయి, రఘు, సాత్విక్, రోహిత్, సాయి, అక్షయ్,నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైలు సాధించేంతవరకు ఉద్యమాలలో టీజెఎస్ క్రియాశీలకంగా పాల్గొంటుంది

భానుపురి/సూర్యాపేట టౌన్

జాతీయ రహదారికి సమాంతరంగా సూర్యాపేట నిధిగా బుల్లెట్ రైలు మరియు రైల్వే కారిడార్ సాధించేంతవరకు జరిగే ప్రతి ఉద్యమంలో తెలంగాణ జన సమితి క్రియా శీకంగా పాల్గొంటుందని ఆ పార్టీ అనుబంధ సంఘాల నేతలు ప్రకటించారు సూర్యాపేటలో నడుస్తున్న నిరాహార దీక్షలో 38వ రోజు సూర్యాపేట నియోజకవర్గస్థాయి తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాల నాయకులు దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోపి , రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నాడు ఉమ్మడి రాష్ట్ర పాలకులు నేడు కేంద్ర రాష్ట్ర పాలకులు అన్యాయం చేస్తూనే ఉన్నారని ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగుతూ ఉంటుందని వారన్నారు తెలంగాణ ప్రజాప్రతినిధులు మాట్లాడక పోవడం మూలంగా నాగార్జునసాగర్ నీళ్లలో అన్యాయం జరిగిందని నేడు హైవే ప్రాంత ప్రజాప్రతిని మాట్లాడకపోతే రైల్వే లో కూడా అన్యాయం జరుగుతుందని నిజంగా అలా జరిగితే ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ దీక్షలో గిరిజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్ ఉపాధ్యక్షులుజాటోత్ శ్రీను నాయక్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పానుకోటి సూర్యనారాయణ, ఫరీద్ సూర్యాపేట మండల కన్వీనర్ ఏనుగు మదు సూదన్ రెడ్డి, యాకూబ్ రెడ్డి ఈశ్వర్ సింగ్ బొజ్జ అనిల్ నీలా లోకేష్ పిట్టల మురళి మల్సూర్ నాయక్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ నగర్ లో ఘనంగా కుంకుమ పూజ



భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట పట్టణంలోని 30 వ వార్డు శ్రీ శ్రీనగర్ రెండో వీధి లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు విజయకృష్ణశర్మ , వంశీ శర్మ ల ఆధ్వర్యంలో గణపతి పూజ, లక్ష్మి పూజ తో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ నగర్ కు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించి తమ సౌభాగ్యం చల్లంగా ఉండాలని అమ్మవారినీ వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో విగ్రహం దాత గుర్రం వెంకట్ రెడ్డి, ప్రమీల దంపతులు,గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రగఢ సుధాకర్,జయ రామ్,గుగ్గిళ్ల శేఖర్, డాక్టర్.పిన్నం రవి , రాట్ల శ్రీనివాస్ , డాక్టర్ రంగు ముత్యం రాజు, డి సతీష్, గేల్లా శ్రీనివాస్ రావు తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

-పని దినాలను 8 గంటలకు పెంచాలి

-ఆల్ ఇండియా మాజీ జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహదేవయ్య,ఆల్ ఇండియా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు



భానుపురి /సూర్యాపేట టౌన్

జీడీఎస్ లను 8వ వేతన సంఘం పరిధిలోకి తీసుకోవాలి ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ ఎస్ఎస్. మహదేవయ్య, ఏఐజీడిఎస్ యు ఆల్ఇండియా ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో ఏఐజీడిఎస్ యు సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు సిహెచ్.పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘ ఆరవ ద్వైవార్షిక సూర్యాపేట డివిజన్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.దేశవ్యాప్తంగా పనిచేస్తున్న జీడీఎస్ లను పర్మినెంట్ చేసి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.జీడీఎస్ ల పని వేళలను అధికారికంగా రోజుకు 8 గంటలకు పెంచి, దానికి తగ్గట్టుగా పూర్తి స్థాయి వేతనం అందించాలని అన్నారు.వివిధ రకాల పోస్టల్ పథకాలకు, ఇన్సూరెన్స్ లకు సంబంధించి జీడీఎస్ లకు విధిస్తున్న టార్గెట్లను తగ్గించాలని పేర్కొన్నారు.జీడీఎస్‌ల సేవా పరిస్థితులపై నియమించిన కమలేష్ చంద్ర కమిటీ నివేదికలోని అన్ని అనుకూల సిఫార్సులను, అలవెన్సులను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ సంఘ సూర్యాపేట డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జీ.నాగరాజు, పి.దివ్య, కోశాధికారిగా సీహెచ్. పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిథున్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు జీ.శంకరయ్య, కార్యదర్శి బి.జయరాజు, నాయకులు ఏ.శ్రవణ్ కుమార్, వీరారెడ్డి, ఎం. ఆంజనేయులు, వై.పట్టాబి రామయ్య, ఎల్.దామోదర్ రెడ్డి, బాలాజీ, శ్రీనివాస్ గౌడ్, ఖాజా మోహినుద్దీన్, కెఆర్ శర్మ, ఉపేందర్ రెడ్డి, ఎల్లయ్య, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, ప్రవీణ్, మిథున్, దివ్య, జలాల్, తిరుపతయ్య, బిక్షం,సంఘ సూర్యాపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లింగయ్య, కార్యదర్శి జీ. నాగరాజు, కోశాధికారి ఎం.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 22-ఏ భూములపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధపడాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



22-ఏ నిషేధిత భూముల అంశంపై శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్ నాయకులు కూడా చర్చకు రావాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తోందన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇబ్బందులు లేకుండా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ అంశంపై శాసనసభలో చర్చ జరిగితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ నాయకులు చర్చకు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించాల్సిన బాధ్యత ఉందన్నారు.కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావించిన అంశాలపై విచారణ జరపాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారి ఆస్తులు పదవుల్లోకి రాకముందు ఎంత ఉన్నాయి.. పదవుల అనంతరం ఎంత పెరిగాయనే అంశంపై విచారణ జరపాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని, పేదలకు ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని రమేష్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు, భూముల అంశాలపై వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేటలో నిర్వహించిన జాతర మేళాకు సుమారు 40 వేల మంది హాజరయ్యారని, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, సర్పంచ్ భూక్యా రాజు నాయక్, నాయకులు జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్ గౌడ్, ధర్మ నాయక్, బొప్పని శ్రీకాంత్, కరుణాకర రెడ్డి, కుంచం అంజయ్య, పాలకుర్తి వెంకట్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3న అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం మహాసభలు




భానుపురి/సూర్యాపేట టౌన్

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘంసూర్యాపేట జిల్లా మహాసభలను అక్టోబర్ 3న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తొగిటి మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, హింస, సామ్రాజ్యవాద దాడులు పెరుగుతున్న నేపథ్యంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.యుద్ధాల వల్ల ముఖ్యంగా మహిళలు, చిన్నా రులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రపంచ శాంతి, ఆయుధ పోటీకి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.అక్టోబర్ 3న జరిగే జిల్లా మహాసభలకు శాంతి, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తొగిటి మురళి పిలుపునిచ్చారు.

## ఆలయం వద్ద అన్నదానం

భానుపురి /కట్టంగూర్,



స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేలా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీరామ్ సంధ్యా వీరేశం,ఆలయ కమిటీ సభ్యులు కొంపెల్లి సైదులు, రెడ్డిపల్లి సైదులు, రెడ్డిపల్లి వీరస్వామి, కోమటి భాస్కర్, బండారు అరుణ్, కొల్లూరు శివ, కాపుగంటి నరేష్, కాపుగంటి గోపి, అయితగోని శివ, అబ్బగోని గణేష్, కొత్త శోభ, కొంపెల్లి సుజాత, వోరుగంటి ఉష తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ లావాదేవీలపై పన్నును ఎత్తివేయాలి


భానుపురి/సూర్యాపేట టౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూపీఐ లావాదేవీల పై విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్దం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ దేశంలో డిజిటల్ విప్లవానికి మారుపేరుగా నిలిచిన యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ చెల్లింపులు ఎప్పట్లాగానే సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయని భావిస్తున్న నేపథ్యంలో, కేంద్రం అమెరికా ప్రయోజనాల కోసమే పన్ను పద్ధతిని తీసుకొచ్చిందని ఆరోపించారు.సాధారణ ప్రజలకు పూర్తి ఉచితంగా ఉంటాయంటూ వాణిజ్య లావాదేవీల సైతం అతిశల్ప పరిణామం మాత్రమే పన్ను విధిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వ వాదన సరికాదని వారు అన్నారు. వాణిజ్య సంస్థలు ఈ పన్ను పోటును వినియోగదారుల నుండే ముక్కు పిండి వసూలు చేస్తారన్న విషయం కేంద్రానికి తెలియదా అని ప్రశ్నించారు. ఈ చర్య వల్ల అన్ని రకాలుగా 30 వేల కోట్లకు పైగా దేశ ప్రజలపై భారం పడనుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత టాక్స్ చెల్లిస్తున్న ప్రజలు అది ప్రభుత్వానికి ఉపయోగపడకపోగా ప్రభుత్వ ధనాన్ని,ఆస్తులని కార్పొరేట్ శక్తులకు రకరకాల పేరిట అప్పజెప్తున్న వైనాన్ని మర్చిపోరని అన్నారు.. బ్రిటిష్ వారు ఇండియాకు టీ, కాఫీలను ఉచితంగా అలవాటు చేసి లక్షల కోట్ల వ్యాపారం నేడు చేస్తున్నట్లు అమెరికా యూపీఐ లావాదేవీల కంపెనీలు 10 ఏళ్లు ఉచితంగా సేవలు అందించి ప్రజలందరికీ అలవాటు అయిన తర్వాత నేడు తొలుత వాణిజ్యానికి, తర్వాత సామాన్యులపై ఈ పన్ను పోటు పెంచే ప్రమాదం ఉందని వారన్నారు. తక్షణమే ఆన్లైన్ లావాదేవీలపై కేంద్రం విధించిన పనులను ఎత్తివేసి మరింత సరళంగా ఆన్లైన్ చెల్లింపులు జరిగేటట్లు చూడాలని వారు కోరారు. ఇప్పటికే మోడీ పాలనలో అన్ని రకాల ధరలు ఆకాశానంటయని, అన్ని రకాల నిజ వేతనాలు పాతాళానికి పడిపోతున్న ఈ నేపథ్యంలో మరికొంత భారాన్ని వేయటమంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందమేనాని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే డిజిటల్ లావాదేవీల పై విధించిన పన్నును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో లక్ష్మీ గణపతి పూజలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో గత 21 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకై ఏర్పాటు చేసిన బంకమట్టి విగ్రహం వద్ద శనివారం ఏడవ రోజు దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, విగ్రహ దాత ముప్పారపు కౌశిక్ సాయి తండ్రి ముప్పారపు నాగేశ్వరరావు, సువర్చల వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. సంతోషిమాత దేవాలయం కమిటీ సభ్యులు గత 30 సంవత్సరాలుగా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు బంకమట్టి విగ్రహము ఏర్పాటుచేసి పూజించటం అభినందనీయమన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

భానుపురి /కట్టంగూర్,



ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మునుకుంట్ల గ్రామానికి చెందిన చింత ధనరాజును లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ అవస రాల నిమి త్తం బియ్యం, వంట సరుకులను క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ నిత్యావసర సరు కులను ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత, లయన్ మంగదుడ్ల శ్రీనివాస్ సౌజన్యం తో అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బం దుల్లో ఉన్న కుటుంబానికి క్లబ్ సభ్యులు అండగా నిలవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ చార్టెడ్ ప్రెసి డెంట్ లయన్ చిక్కు శేఖర్, క్లబ్ అడ్వైజర్ లయన్ రెడ్డిపల్లి సాగర్, క్లబ్ కోశాధికారి లయన్ వెంకటేశ్వర్లు కల్లూరి, క్లబ్ పిఆర్ఓ లయన్ బొడ్డుపల్లి వెంకన్నతో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.